

రేపు టీటీడీలో వస్త్రాల టెండర్ కమ్ వేలం

తిరుపతి బ్యూరో : శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన వస్త్రాలను సెప్టెంబరు 29వ తేదీ టెండర్ కమ్ వేలం వేయనున్నారు. కొత్తవి/ఉపయోగించిన/పాక్షికంగా దెబ్బతిన్న వస్త్రాలు 14 లాట్లు ఉన్నాయి. ఇందులో కొత్త ఆర్ట్ సిల్క్ చీరలు, కొత్త ఆర్ట్ సిల్క్ ధోతీలు/అప్పర్స్, వాడిన/పాడైన ధోతీలు, కొత్త పాలిస్టర్ / నైలాన్ /నైలెక్స్ చీరలు, కొత్త లుంగీలు, క్లాత్ బిట్స్, ఆర్డినరీ టవల్స్/అప్పర్స్, పాలిస్టర్ అప్పర్స్, టర్కీ టవల్స్, రెడీమేడ్స్, హుండీ గలీబులు ఉన్నాయి. ఇతర వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ (వేలం) కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో గానీ, టీటీడీ వెబ్‌సైట్ లో సంప్రదించాలని కోరారు.

కరెంట్ ఛార్జీల భారం రద్దు చేయకుంటే..

బషీర్‌బాగ్ ఉద్యమ స్ఫూర్తి రగిలిస్తాం
జిల్లావ్యాప్తంగా వామపక్షాల నిరసనలు

గూడూరులో..

ప్రభుత్వానికి 'షాక్' తప్పదు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, చిత్తూరు అర్బన్, నగరి

పెంచిన కరెంటు చార్జీలు రద్దు చేయాలని, ప్రజా ఉద్యమాలపై నిర్బంధానికి నిరసనగా బుధవారం తిరుపతి కలెక్టరేట్ వద్ద వామపక్షాలు ధర్నా నిర్వహించాయి. ప్రజల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి 'షాక్' ఇస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, పి. మురళి, ఆర్ హరికష్ణ మాట్లాడుతూ బిజెపి షరతులకు తలొగ్గి రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తూ ప్రజలపై విద్యుత్తు చార్జీల భారాలను వేయడాన్ని తప్పుపట్టారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కరెంట్ చార్జీలను పెంచితే వామపక్షాలు పెద్ద ఎత్తున మిలిటెంట్ ఉద్యమాల చేపట్టి గద్దె దించారని గుర్తు చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల వల్ల, ఇంటి పన్నుల భారాలు వల్ల, చెత్త పన్ను భారాలు వల్ల సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజా ఉద్యమాలపై తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని మంటగలుపుతున్నారని, రాష్ట్రంలో ప్రజా పరిపాలన లేదని విమర్శించారు. విద్యుత్ చార్జీల భారాలను తగ్గించకపోతే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఇంటికి సాగనంపుతారని అన్నారు. విద్యుత్ చార్జీల భారాలు తగ్గించే వరకు రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాలు ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి, నాయకులు టి సుబ్రహ్మణ్యం, జయచంద్ర, సాయి లక్ష్మి, హేమలత, బుజ్జి, జయంతి, రాధా, వేణు, ముని రాజా, చిన్న, మల్లికార్జున రావు, ఎన్ డి శ్రీను, రమేషు, ఓవి రమణ, హరినాథ్, వెంకటేశు, పార్థసారధి, రఘు, శివానందం, సిపిఐ నాయకులు రాధాక్రిష్ణ, ఎండి రవి, శ్రీరాములు, రామకృష్ణ, సిపిఐఎంఎల్ న్యూడెమెక్రసీ నాయకులు అంకయ్య, వెంకటరత్నం పాల్గొన్నారు.

గూడూరులో... పెంచిన ట్రూఅప్ ఛార్జీలను తగ్గించాలని ఆర్డీవో కార్యాలయం ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగి శివకుమార్, ఎస్.సురేష్, అడపాల ప్రసాద్, పుట్టా శంకరయ్య, ఎంబేటి చంద్రయ్య, ధనమ్మ, యశోదమ్మ పాల్గొన్నారు.

మరమగ్గాలకు 500యూనిట్లు ఉచితంగా ఇవ్వాలి

నగరిలో.. మరమగ్గాలకు 500య ఊనిట్ల వరకు ఉచితంగా కరెంట్ ఇవ్వాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాయి. సిపిఎం, సిపిఐ కార్యదర్శులు పెరుమాళ్, కోదండయ్య మాట్లాడుతూ ట్రూఅప్, సర్‌ఛార్జీల పేరుతో వినియోగదారులపై భారాలు మోపడం సరికాదన్నారు. తమిళనాడులో వలెనే 500 యూనిట్లు వరకు విద్యుత్‌ను ఉచితంగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలన్, బాషా, మురళి, జగదీష్, దేశప్ప, వెంకటేష్, రాజేశ్వరి పాల్గొన్నారు.

మరో బషీర్‌బాగ్ ఉద్యమం తప్పదు

చిత్తూరు అర్బన్ : .రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కి విద్యుత్తు చార్జీలు విపరీతంగా పెంచి ప్రజలపై పెను భారం మోపడాన్ని నిరసిస్తూ బుధవారం సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో చిత్తూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు అధ్యక్షతన వహించారు.. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా విద్యుత్ చార్జీలను పెంచబోనని హామీ ఇచ్చి ఇప్పటికి ఐదుసార్లు పెంచారన్నారు. పేదలకు 200యూనిట్లు వరకు ఉచితమని చేసిన ప్రకటన సైతం బూటకమని అన్నారు.. రైతాంగానికి స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగం ఆడిట్ పేరున ఉచిత విద్యుత్ కు మంగళం పాడ బోతున్నారని విమర్శించారు. సిపియం జిల్లా కార్యదర్శ వాడ గంగరాజు మాట్లాడుతూ గతంలో విద్యుత్ చార్జీలను పెంచిన చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు ఏ విధంగా కూల్చి వేశారో జగన్ గుర్తుంచు కోవాలని అన్నారు. నాడు బషీర్ బాగ్ అమరుల త్యాగం మరువ లేమని వారి స్ఫూర్తితో విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఐ నాయకులు మణి, విజయ గౌరి, జయలక్ష్మి, రఘ, జయకుమారి, రమాదేవి, జమిలాబి, కుమారి, కోమల, లత, సిపిఎం నేతలు చైతన్య, ఓబుల్ రాజు, గిరిధర గుప్తా, భువనేశ్వరి, మురళి, జ్యోతి ఈశ్వరయ్య , జయంతి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి కలెక్టరేట్ ఎదుట

చిత్తూరు కలెక్టరేట్ ఎదుట

టికెట్ల టెన్షన్

వైసిపి ఎంఎల్ఎల్లో ఆందోళన

రిజర్వుడు స్థానాలన్నీ కొత్త వారికేనా ...?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'కొందరికి టికెట్లు రావచ్చు.. మరికొందరికి రాకపోవచ్చు.. రానివారికి ప్రత్యామ్నాయం చూపిస్తాం.. గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలి.. 175కు 175 సీట్లు గెలవడమే టార్గెట్' అని సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. దీంతో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అధికార పార్టీ ఎంఎల్ఎల్లో కలవరం మొదలయ్యింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జరిపిన పర్సనల్ సర్వేలో తమకు ఎన్ని మార్కులొచ్చాయోనన్న టెన్షన్ వారిలో మొదలయ్యింది. ఆ విధంగా చూస్తే తిరుపతి జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో ఏడూ వైసిపి ఎంఎల్ఎలే ఉన్నారు. వీటిలో మూడు రిజర్వుడు ఉన్నాయి. మూడు రిజర్వుడులోనూ కొత్తవారికి అవకాశం కల్పించి, పాతవారిని పక్కన పెడతారని సమాచారం. అలాగే చిత్తూరు జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. జగన్ జరిపిన సర్వేలో రెండు రిజర్వు స్థానాల్లో కొత్తవారిని, రెండు జనరల్ స్థానాల్లో గెలుపు గుర్రాలను మార్పు చేయాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కుప్పంలో చంద్రబాబుకు పోటీగా ఎంఎల్‌సి భరత్‌ను ఎప్పటినుంచో బరిలో దింపి ఉంచారు. తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి తన కుమారునికి ఇవ్వాలని కోరినా, కరుణాకర్‌రెడ్డినే ఈసారి బదిలో దింపనున్నట్లు తెలుస్తోంది. అలాగే టిటిడి ఎంప్లాయిస్ ఓట్లు, తిరుపతి అభివృద్ధి ఓట్లు అన్నీ బదలాయింపు జరగాలంటే ఖచ్చితంగా కరుణాకర్‌రెడ్డి ఉంటేనే మంచిదని భావించినట్లు సమాచారం. చంద్రగిరిలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు మోహిత్‌రెడ్డికి ఇవ్వనున్నారు. జగన్ ఏర్పాటు చేసిన కోర్‌కమిటీలో విజయసాయిరెడ్డి స్థానంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఇప్పటికే నియమించిన విషయం తెలిసిందే. ప్రస్తుత మంత్రికీ సీటు ఇచ్చేది లేదని చెప్పినట్లు సమాచారం. టిడిపి, జనసేన కూటమిని ఎదుర్కోవాలంటే ఆర్థికంగా బలమున్న వ్యక్తులనే బరిలో దింపాలనే యోచనలో జగన్ ఉన్నారని తెలుస్తోంది.

కార్పొరేట్ టీచర్లకు ఆదివారం సెలవివ్వాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - తిరుచానూరు

కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచర్లకు, అధ్యాపకులకు ఆదివారం సెలవు ప్రకటించాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డికి బుధవారం వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం అధికారికంగానే ఆదివారం సెలవు ప్రకటించినప్పటికీ, ఏ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అమలు చేయడం లేదన్నారు. పనిభారం పెరగడమే గాకుండా, సెలవుల్లేక మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థులకు ఆదివారం బలవంతంగా చదువులు చెబుతూ, అధ్యాపకులకు సెలవు లేకుండా చేసిందన్నారు. విద్యార్థులు, టీచర్లు ఆదివారం సైతం కుటుంబంతో గడపలేకపోతున్నారన్నారు. డిఇఒ, ఆర్ఐఒ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, జిల్లా కార్యదర్శి కె.సుమన్, భాస్కర్ పాల్గొన్నారు.

కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డికి వినతిపత్రం ఇస్తూ...

తలకోన హుండీ లెక్కింపు

యర్రావారిపాలెం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయం నందు బుధవారం మదనపల్లి డివిజన్ దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ హుండీ లెక్కింపు జరిగింది. ఈ హుండీ లెక్కింపు ద్వారా 85 రోజులకు గాను రూ. 5,12,597 ఆదాయం రాగా అన్నదానం హుండీ లెక్కింపు ద్వారా రూ.41,456 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి జయ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భూమిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి కమిటీ సభ్యులు నాగిరెడ్డి, సురేషు , జయంతు, మధుసూదన్ శెట్టి, రాజేశ్వరి, మంజుల, శివ ప్రసన్న శర్మ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా గోవిందరాజస్వామి పవిత్రోత్సవాలు

తిరుపతి సిటి : శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు బుధవారం సాయంత్రం పూర్ణాహుతితో ఘనంగా ముగిసాయి. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్నపనతిరుమంజనం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునిక్రిష్ణారెడ్డి, ఆలయ ప్రధానార్చకులు ఎపి.శ్రీనివాస దీక్షితులు, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.

రహదారుల విస్తరణతో ప్రజాభివృద్ధి : భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి టౌన్ : నూతన రహదారులను తీసుకురావడం, అంతర్గత రోడ్లను ఆధునికరించడం వలన ప్రజాభివద్ధి పెరుగుతుందని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. తిరుపతి అభివద్ధిలో భాగంగా చేపట్టిన అలిపిరి మెయిన్ రోడ్డులోని మునిసిపల్ హైస్కూల్ గ్రౌండ్ నుంచి గిరిపురం, చెన్నారెడ్డి కాలనీ, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్డును కలుపుతూ నిర్మిస్తున్న స్లిప్ వే రోడ్డు నిర్మాణ పనులను, అదేవిధంగా మునిసిపల్ పార్క్ నుండి దోభీ ఘాట్ మీదుగా సత్యనారాయణ పురం వరకు నిర్మించబోతున్న మాస్టర్ ప్లాన్ రోడ్డును గురువారం భూమన అభినయ్ రెడ్డి పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బస్వ గీత, అనీష్ రాయల్, తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ కట్టా గోపియాదవ్, నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్ పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కారించాలి : జేసీ

ప్రజాశక్తి - గూడూరు రూరల్

'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ తెలిపారు . బుధవారం తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని డి.ఎన్. ఆర్ కమ్యూనిటీ హాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి గూడూరు పట్టణ, చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు . ఈ సందర్భంగా తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ వినతి పత్రాలను పరిశీలించి ఆయా శాఖల అధికారులకు అందజేసి సత్వరమే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ , గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు .

గూడూరులో జేసీ బాలాజీ, ఆర్డీవో కిరణ్‌కుమార్

సమస్యలు పరిష్కరించాలని వినతి

పట్టణంలో నర్సయ్యగుంట కాలనిలో మురుగు కాలువలతో పాటుగా సీసీ రోడ్లు వేయాలని జనసేన పట్టణ అధ్యక్షులు పేదిశెట్టి ఇంద్రవర్ధన్ కోరారు. ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు.

స్విమ్స్ దేశంలో నంబర్ 1 కావాలి : ఈవో

మెడికల్ విద్యార్థులతో ఈవో ముఖాముఖి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

స్విమ్స్ దేశంలోనే నంబర్ 1 కావాలని టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి అన్నారు. మహతి ఆడిటోరియంలో శ్రీ పద్మావతి మహిళా మెడికల్ కళాశాల విద్యార్థినులకు బుధవారం చేపట్టిన మోటివేషనల్ టాక్ విజయవంతమయ్యింది. ఈవో ఎవి ధర్మారెడ్డి మాట్లాడుతూ స్విమ్స్‌ను న్యూఢిల్లీలోని ఎయిమ్స్ స్థాయికి చేర్చాలన్నారు. స్విమ్స్ సంచాలకులు ఆర్‌వి కుమార్, డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ల బిట్ల, ప్రిన్సిపాల్ ఉషా కళావత్, వైస్ ప్రిన్సిపాల్స్ ముత్తీశ్వరయ్య, నాగరాజు పాల్గొన్నారు. విద్యార్థులు కోరిన సౌకర్యాల పట్ల ఈవో సానుకూలంగా స్పందించారు. విద్యార్థినుల కోసం నూతనంగా నిర్మిస్తున్న హాస్టల్ వసతి సముదాయాన్ని నవంబర్‌లో ప్రారంభిస్తామన్నారు. అథర్వణ వేదంలో భాగమైన ఆయుర్వేదాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. ప్రధానంగా వేద విశ్వవిద్యాలయంలో ఉన్న వైద్య విజ్ఞానానికి పనికి వచ్చే పుస్తకాలను, ఎస్వీబీసి ప్రసారం చేస్తున్న భగవద్గీతలోని తాత్పర్య సహిత శ్లోకాలను కనీసం రోజుకు ఒక్కటి చదవాలని సూచించారు.

ఉద్యాన రైతులకు సబ్సిడీలు

ప్రజాశక్తి - బాలాయపల్లి

ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం అధికంగా పథకాలు మంజూరు చేసిందని వెంకటగిరి క్లస్టర్ ఉద్యాన శాఖ అధికారి జి.ఆనంద రెడ్డి పేర్కొన్నారు. ఉద్యాన పంట రైతులకు సబ్సిడీ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల తోటలు, కూరగాయలు, పూల మొక్కలు సాగు చేసే రైతులకు సబ్సిడీ ఇస్తామన్నారు. ఎకరా మామిడి సాగుకు రూ 7,980లు, నిమ్మ సాగుకు రూ 9,602 లు, జామ సాగుకు రూ 1750లు, డ్రాగన్ ఫ్రూట్ సాగుకు రూ 30 వేలు, కూరగాయల తోటలకు రు 20వేలు, పామాయిల్ మొక్కకు రూ 190 చొప్పున ఎకరాకు 100 మొక్కలకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందజేస్తుందన్నారు. తీగ జాతి కూరగాయలు పందిళ్లు నిర్మాణం కోసం రూ 16వేలు మంజూరు చేయడం జరుగుతుం దన్నారు. ఇక 16 లీటర్ల సామర్థ్యం కలిగిన తైవాన్ స్ప్రే 8 వేలు సబ్సిడీతో అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు మొక్కలు కొనుగోలు చేసిన బిల్లును ఆ రైతులకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లను మీ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో అందజేయాలన్నారు. ఇవి కావాల్సిన వారు. 7995009767 ఈ నెంబర్ ని సంప్రదించాలని తెలియజేశారు.

భవ్యశ్రీ మృతికి కారకులను శిక్షించాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాలపురానికి చెందిన మునిక్రిష్ణ, పద్మావతి దంపతుల కుమార్తె భవ్యశ్రీ (16) మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని తిరుపతి జిల్లా వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు వలిపి శ్రీరాములు, కార్య నిర్వాహక కార్యదర్శి దేరంగుల శ్రీధర్ డిమాండు చేశారు. భవ్యశ్రీ మరణంపై తమకు అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. భవ్యశ్రీ మరణం వెనుక ఆమెను వేధించిన యువకుల హస్తం ఉండవచ్చని చెప్పారు. ఫోరెన్సిక్ నివేదిక రాకనే, ఓ వైద్యుడు చెప్పిన ప్రాథమిక సమాచారంతో భవ్యశ్రీ ది ఆత్మహత్య అని పోలీసులు తేల్చడం విడ్డూరంగా ఉందనీ, భవ్యశ్రీ మరణంపై మాట్లాడకూడదని చిత్తూరు ఎస్పీ రిషాంత్ రెడ్డి హెచ్చరిక జారీ చేయడం మంచిది కాదన్నారు. భవ్యశ్రీ మరణంపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండు చేశారు.

అన్నమాచార్యలో ఓరియంటేషన్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి-కరకంబాడి మార్గంలోని అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ సైన్సెస్‌లో 2023-24 బీటెక్ మొదటి సంవత్సరం చేరిన 850 మంది విద్యార్థులకు కళాశాలలోని అన్నమయ్య ఆడిటోరియంలో బుధవారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐజర్ తిరుపతి డీన్ ఆర్ అండ్ డి రిజిస్టర్ ప్రొఫెసర్ విజయ మోహన్ పిళ్ళై హాజరై విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను చేరుకోవాలంటే ఎటువంటి పద్ధతులను అనుసరించాలని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ప్రోగ్రాం అధిపతులు డాక్టర్ రమ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్, ఆర్ అండ్ డి కోఆర్డినేటర్ డాక్టర్ గురుజవహర్ పాల్గొన్నారు.

విజయ మోహన్ పిళ్లైని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ నాదముని రెడ్డి

ఆస్పత్రిలో విశ్రాంతి తీసుకునే స్థలం లేక మురుగు కాల్వ గట్టుపై పడుకున్న రోగుల బంధువులు

విశ్రాంతి గృహాన్ని మందుల గోదాంగా మార్చేసిన వైద్యాధికారులు

ఏహెచ్‌లో 'విశ్రాంతి'కి చోటేది..?

- మందుల గోదాంగా విశ్రాంతి భవనం
- సేద తీరే దారి లేక రోగి బంధువుల అవస్థలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పేరుకు పెద్దాస్పత్రి. తూర్పు మండలాల ప్రజలకు ప్రధాన దిక్కు. సంపూర్ణ కోవిడ్ కేర్ కేంద్రంగానూ రూపుదిద్దుకుంటోంది. త్వరలో 150 పడకల ఆసుపత్రిగా రూపాంతరం చెందనుంది. ఆసుపత్రికి అనుబంధంగా నెఫ్రో ప్లస్ ఉచిత డయాలసిస్ కేంద్రంగా నడుస్తోంది. అయితే ఇన్ని ఉన్నా ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లుగా ఉండే రోగులకు అటెండర్లుగా వస్తున్న బంధువులకు తగిన విశ్రాంతి గదులు మాత్రం అందుబాటులోని లేని వైనం. దీంతో సేద తీరేందుకు సరైన వసతి లేక రోగుల బంధువుల అవస్థలు వర్ణనాతీతం. ఐదేళ్ల కిందట ఆసుపత్రి ఆవరణలో ఓ విశ్రాంతి భవనాన్ని నిర్మించినా అది దుర్వినియోగం కావడంతో రోగుల బంధువులకు ఇబ్బందుల తప్పడం లేదు. ఈ నేపథ్యంలోనే ఆసుపత్రిలో విశ్రాంతి తీసుకోకూడదంటూ ఓ వ్యక్తిని సెక్యూరిటీ సిబ్బంది బయటకు పంపేయడంతో ఆసుపత్రి ముందున్న డ్రైయినేజీ కల్వర్టుపై నిద్రిస్తూ మురుగుకాలువలో పడి మృతి చెందిన సంఘటన రెండు రోజుల కిందట చోటు చేసుకుంది. విశ్రాంతి గదులు అందుబాటులో ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని రోగి బంధువులు ఆసుపత్రి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు.

మందుల గోదాంగా విశ్రాంతి భవనం

తిరుపతి, నెల్లూరు జిల్లాల్లోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కేవీబీపురం, సత్యవేడు, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాళెం, పెళ్లకూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట తదితర మండలాల గ్రామాల పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలన్న గొప్ప ఆశయంతో ఆనాటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తి పట్టణంలోని అయ్యలనాడు చెరువులో 1996 జూలై 7వ తేదీన 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దాదాపు 3 కోట్లు 87 లక్షల 70 నిధులతో వందపడకల ఆసుపత్రి నిర్మాణం జరిగింది. రెండేళ్ల కిందట ఆసుపత్రి సిల్వర్ జూబ్లీ వేడకలు సైతం జరుపుకుంది. అయితే ఆసుపత్రికి వస్తున్న రోగుల తాకిడి దృష్ట్యా 100 నుంచి 150 పడలకు పెంచాలని ప్రతిపాదన చేశారు. ఈ క్రమంలోనే ఆసుపత్రికి వచ్చే రోగుల బంధువులు ఇబ్బందులు పడకుండా 2019లో మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో సుమారు రూ.50 లక్షల వ్యయంతో రెండు గదులతోటి ఓ విశ్రాంతి భవనాన్ని నిర్మించారు. అయితే భవనాన్ని నిర్మించి నాలుగేళ్లు కూడా కాకముందే దాన్ని మందుల గోదాముగా మార్చేశారు ఆసుపత్రి అధికారులు.

విస్తరణ పనుల్లో జాప్యమే కారణమా..!

వైసీపీ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టాక ప్రస్తుత ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆసుపత్రి దినదినాభివృద్ధి చెందుతోంది. ఆసుపత్రికి గ్రేడ్-ఏ గుర్తింపు తీసుకు రావడంలోనూ ఆయన కృషి మరువలేనిది. ప్రస్తుతం రూ.12 కోట్ల వ్యయంతో ఆసుపత్రి విస్తరణ పనులు జరుగుతున్నాయి. 2021లో ప్రారంభమైన ఈ పనులు ఇంకనూ సాగుతుండటంతో ఆసుపత్రిలో మందులను నిల్వ చేసుకునే వీలులేక విశ్రాంతి భవనాన్ని మందుల గోదాముగా మార్చారన్న విమర్శలు వస్తున్నాయి. కాంట్రాక్టర్‌కు అధికార పార్టీ మధ్య ఏర్పడ్డ తగాదా కారణంగా విస్తరణ పనుల్లో జాప్యం జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి.

విస్తరణ పనుల వల్లే: డాక్టర్ విజయలక్ష్మి, సూపరింటెండెంట్

ఆసుపత్రిలో జరుగుతున్న విస్తరణ పనుల వల్ల మందుల నిల్వకు గదుల కొరత ఏర్పడింది. అందుకే గతంలో ఉన్న వైద్యాధికారులు విశ్రాంతి భవనాన్ని మందుల నిల్వకు వినియోగించారు. ప్రస్తుతం పనులు పూర్తి కావస్తున్న నేపథ్యంలో త్వరలోనే విశ్రాంతి భవనాన్ని పూర్తి స్థాయిలో రోగుల బంధువుల కోసం అందుబాటులోకి తెస్తాం.

మహిళ వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌కు నేతృత్వ అవార్డు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పూర్వపు ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ జె కాత్యాయని కి ఇంటర్నేషనల్ ఎవిడెంట్ క్రిషన్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారిచే 22-23, గాను నేతృత్వ అవార్డు బహూకరించారు. ఈ అవార్డు లభించిన సందర్భంగా యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య భారతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ రజని, ప్రొఫెసర్ ఇ. అనురాధ ఎంబీఏ విభాగం అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య జె. కాత్యాయనిని అభినందించారు.

అవార్డు స్వీకరిస్తున్న ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్

రైతుకు కడుపు మండి సచివాలయానికి తాళం

- అందని సంక్షేమ పథకాలు
- మూడు గంటల పాటు నిరీక్షణ

ప్రజాశక్తి - బాలాయపల్లి : సచివాలయం వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి సచివాలయం చుట్టూ తిరిగి అలసిపోయిన బాధితుడు కడుపు మండి సచివాలయం కి తాళం వేసిన సంఘటన తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం అలిమిలి సచివాలయంలో బుధవారం వెలుగు చూసింది. బాధితుడు నెమళ్ళ పూడి వెంకటరమణ రెడ్డి కథనం మేరకు.. తనకు ఉన్న వ్యవసాయ పొలం అమ్మి సుమారు 10 ఏళ్ళ అవుతున్న ఆన్ లైన్ లో పేరు చూపించడంతో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛనుకు అర్హుడు కాకుండా పోవడంతో సచివాలయం వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి తాను పొలం అమ్మేశానని, తనకు పొలం ఎక్కువగా ఉందని చూపిస్తున్న ఆన్లైన్ లో తన పేరు తొలగించాలని కార్యాలయం చుట్టూ ఉదయం, సాయంత్రం కాళ్లరిగేలా తిరిగినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మూడు గంటలు నిరీక్షణ

సచివాలయం కు తాళం వేయడంతో సచివాలయం సిబ్బంది మూడు గంటల పాటు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో తాను చేసేది ఏమీ లేదని తహశీల్దార్ శ్రీనివాసులుకు, ఎంపిడిఓ కి సమాచారం ఇవ్వడంతో తహశీల్దార్ ఆదేశాలు మేరకు డిప్యూటీ తహశీల్దారు అజ్మీతుల్ ఖాన్ సంఘటన స్థలానికి వెళ్లి ప్రస్తుతం అలిమిలి సచివాలయం పరిధిలో రీ సర్వే జరుగుతోందని, అప్పుడు మీ పేర్లు తొలగిస్తామని చెప్పడంతో సచివాలయం తాళం తీయడంతో సచివాల య ఉద్యోగులు విధులు ఇర్వహించారు.

సర్ది చెబుతున్న డిప్యూటీ తహశీల్దార్

కార్యాలయానికి తాళం వేసిన దృశ్యం

ఎర్రచందనం కూలీలు అరెస్టు

- 20 దుంగలు, మోటారు సైకిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): అన్నమయ్య జిల్లా సుండుపల్లి వద్ద పింఛా డ్యాం సమీపంలో ఎర్రచందనం దుంగలను కారులో లోడ్ చేస్తున్న ఐదుగురిని అరెస్టు చేసి, వారి నుంచి 20ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఒక కారు, మరో మూడు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ జి. చెంచుబాబు ఆధ్వర్యంలో రిజర్వు ఇన్స్పెక్టర్ కె.సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ విశ్వనాధ్ టీమ్ తిరుపతి కార్యాలయం నుంచి బయలుదేరింది. వీరు అన్నమయ్య జిల్లా సానిపాయ రేంజ్, జిల్లేళ్ల మంద అటవీ పరిధిలోని పింఛా డ్యాం వద్ద కూంబింగ్ చేస్తుండగా, మంగళవారం ఒక కారులో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూ కనిపించారు. తమిళనాడు తిరువన్నామలై జిల్లా పోలూరు తాలూకాకు చెందిన బాలు (36), సీ.కష్ణన్ (30), వేలూరు జిల్లా ఆనైకట్టుకు చెందిన ప్రభు శంకరన్ (29), ప్రభు జయరామన్ (33), ఎస్. అరుల్ (20)లను అరెస్టు చేశారు. వీరి నుంచి 20ఎర్రచందనం దుంగలతో పాటు, కారు, మూడు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.కోటి వరకు ఉండవచ్చునని అంచనా వేశారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బందిని కర్నూల్ రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ అభినందించి, రివార్డులు ప్రకటించారు.

పోలీసు అధికారులు స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు

రేపు డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి-పాకాల: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగుల కోసం సెప్టెంబర్ 29వ తేదీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ మొహిద్దీన్ బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జెకెసి విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ పాసైన విద్యార్థులకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని అన్నారు. అపోలో ఫార్మసీ ఫ్లిప్కార్ట్,క్విస్,కార్ప్ సొల్యూషన్స్ కంపెనీలు వివిధ ఉద్యోగాల కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని అన్నారు. జాబ్ మేళాకు సంబంధించిన పోస్టులను ఆవిష్కరించారు. డిగ్రీ పాసై ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా అన్ని ఒరిజినల్, జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు జెకెసి సమన్వయకర్త డాక్టర్ ఎస్ వి రమేష్ కుమార్ 9491520740 ఫోను నెంబరు ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఈశ్వర బాబు, మోహన్ బెహరా, మాధవి, రమణమ్మ, రవి పాల్గొన్నారు.

జ్యోతిబసు నగర్‌లో మౌలిక వసతులు కల్పించండి...

కలెక్టర్‌కు సిపిఎం నాయకుల వినతి

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని మున్సిపాలిటీ లోని జ్యోతి బసు నగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో తిరుపతి కలెక్టర్ కి బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ జ్యోతిబసునగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించామని ఆయన స్పందించి తహశీల్దారు, మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారన్నారు. జ్యోతి బసు నగర్‌లో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఇప్పటికే అక్కడ ఉంటున్న వారు ఇంటి పన్ను , కరెంట్ చార్జీలు కడుతు న్నారన్నారు. వారికి మౌలిక వసతులు కలిపించి తాగునీరు బోరు వేయించి ఎంజాయ్మెంట్ సర్టిఫికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కేఆర్ సుబ్రహ్మణ్య పిళ్లై, వై నందయ్య, ఎన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నాగభూషణమ్మకు నివాళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం వేణుగోపాలపురానికి చెందిన నాగభూషణమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్, మాజీ ఎంపిపీ, చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, తడుకు సర్పంచి బొబ్బిలి వెంకటేష్ యాదవ్ కలసి భౌతిక కాయంను సందర్శించి నివాళులు అర్పించారు. ఆమె మృతికి వివరాలను అడిగి తెలుసుకుని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట టిడిపి మాజీ ఎంపీటీసీ. ఆదిమందుడి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి కొత్త కన్వీనర్.. కొత్త ఒరవడి

- గ్రూప్ రాజకీయాలకు చెక్‌పెట్టే దిశగా ప్రయాణం

ప్రజాశక్తి - పిచ్చా టూరు: సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండలం వైసిపి నూతన కన్వీనర్ గా కొండూరు వెంకట చలపతి రాజును ఆ పార్టీ అధిష్టానం గత వారం నియమించింది. మండల పార్టీ కన్వీనర్ గా నియామకం అయిన రోజు నుండే చలపతి రాజు పార్టీని ఉత్తేజ పరిచే పనిలో నిమగ్నమయ్యారు. ప్రతి పంచాయతీ లోనూ పర్యటిస్తూ స్థానికంగా ఉన్న రాజకీయ మేధావుల నుండి విలువైన సలహాలు, సూచనలు, వారి ఆశీర్వాదాలు స్వీకరిస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులైన సర్పంచ్, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకులను కలుసుకొని వారిని పూల మాలతో, శాలువాతో సత్కరించి పార్టీ బలోపేతానికి సహకరించాలని కోరుతున్నారు. ఇలా కొత్త కన్వీనర్ మండలంలో చేపడుతున్న కొత్త కార్యక్రమం తో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేడర్ లో నూతనోత్సాహం నింపుతోంది. మొత్తం మీద కొత్త కన్వీనర్ రాక మండలంలో కొత్త ఒరవడిని సృష్టించిందని అందరి నోటా చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్ రాజు,సుబ్రమణ్యం రెడ్డి, బాబు రెడ్డి, సూరిబాబు పాల్గొన్నారు.

ఆస్టర్ నారాయణాద్రి హెల్త్ చెకప్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్డియాక్ మెగా హెల్త్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. స్థానిక తిరుమల బైపాస్ రోడ్ లోని మున్సిపల్ పార్కు వద్ద బుధవారం ఉదయం నిర్వహించిన ఈ శిబిరంలో కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్, ఈసీజీ (ఎలక్ట్రో కార్డియోగ్రామ్), షుగర్ టెస్ట్, బ్లడ్ ప్రెజర్ టెస్ట్, కంప్లీట్ బ్లడ్ కౌంట్ టెస్ట్, లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్ లు చేపట్టారు. వైద్య శిబిరానికి హాజరైన వారికి ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుమంత్ రెడ్డి, ప్రఖ్యాత కార్డియోవాస్కులర్, థొరాసిక్ సర్జన్ డాక్టర్ త్రిలోక్ పొందూరితో సహ పలువురు వైద్యులు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని మాట్లాడుతూ ఈ హెల్త్ క్యాంపును గ్రాండ్‌గా సక్సెస్ చేయడంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తిరుపతి ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో, గుండె ఆరోగ్యం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంలో తమ ఆసుపత్రి తిరుగులేని నిబద్ధతను కలిగి ఉంటుంది అని తెలిపారు. హెల్త్ క్యాంపులో సుమారు 400 మంది రోగులు హాజరై వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి -తడ: మండలం లోని ప్రాథమిక పాఠశాల ల ఉపాధ్యాయులకు పాఠశాల సముదాయ శిక్షణా కార్యక్రమం, ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాల లలో సబ్జెక్ట్ బోధిస్తున్న ఉపాధ్యాయులకు (స్కూల్ అసిస్టెంట్)శిక్షణ కార్యక్రమం ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తడలో రెండు రోజుల పాటు నిర్వహించారు. ఐ ఎఫ్ పి (ఇన్ ట్రాక్టివ్ ఫ్లాట్ పానల్)ద్వారా, రిసోర్స్ పర్సన్ ల ద్వారా శిక్షణను నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను ఏ విధంగా పెంపొందించాలి? సృజనాత్మక ఆలోచనలను ఏ విధంగా పెంపొందించాలి ? అనే విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మల్లికార్జున రావు, ప్రధానోపాధ్యాయులు సురేష్ పాల్గొన్నారు.

బలమైన ఆహారంతో తల్లీబిడ్డ ఆరోగ్యం శ్రేష్టం: సిడిపిఒ

ప్రజాశక్తి - గూడూరు : బలమైన ఆహారంతో తల్లి బిడ్డ ఆరోగ్య వంతంగా వుంటారని సిడిపివో మెహబూబీ పేర్కొన్నారు. గూడూరు గాంధీనగర్ లోని సిడిపిఓ కార్యాలయంలో మెహబూబి ఆధ్వర్యంలో పౌష్టిక ఆహార మహోత్సవాలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మెహబూబీ మాట్లాడుతూ పోషణ మహా అనే కార్యక్రమంలో భాగంగా 1 తేదీ నుంచి 30వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా 27వ తేదీ పోషక మహా అనే కార్యక్రమంలో తిరుపతి జిల్లా పీడీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారన్నారు. గూడూరు ప్రజల తరపున పీడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 15 మంది గర్భిణులకు సీమంతం చేశారు. పీడీ మాట్లాడుతూ గర్భవతులు విలువలతో కూడిన పోషక ఆహారం ప్రదర్శిం చారు. రుచికరమైన వంటకాలు చాలా విధా లుగా తయారు చేసుకోవచ్చని చూపించడం , అవి చూసి నేర్చుకునే విధంగా చూపిం చారు. శక్తివంతమైన ఆహారం తీసుకుంటే శక్తి వంతులుగా బిడ్డలు తయారవుతారని, ప్రభుత్వం నుంచి వారికి అన్ని రకాలుగా తోడుంటామని ప్రభుత్వం నుంచి వచ్చే వైఎస్ఆర్ సంపూర్ణ కానుకను గర్భవతులందరూ వినియోగిం చుకోవాలని ఆహారంలో పోషక విలువలు తెలుసుకోవాలని కుటుంబ సభ్యులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు.

మాట్లాడుతున్న సిడిపివో మెహబూబి

పర్యావరణ హిత టూరిజం అభివృద్ధి చెందాలి: మేయర్

ప్రజాశక్తి- తిరుచానూరు: పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి అవుతుందని, తిరుపతి లాంటి నగరంలో పర్యాటక రంగం, ఆతిథ్య రంగానికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, పర్యావరణహితంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని జెసి డికే బాలాజీ, నగరపాలక సంస్థ మేయర్ శిరీష, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి సంయుక్తంగా అన్నారు. బుధవారం ఉదయం స్థానిక రామానుజ సర్కిల్‌లో ప్రపంచ పర్యాటక దినం 2023 పురస్కరించుకుని ఏర్పాటు చేసిన 2 కె రన్ లో మేయర్, జెసి, ఎస్పీ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ మాట్లాడుతూ టూరిజం పైన ఆధారపడి అనేక మంది జీవనం సాగిస్తున్నారని హోటల్స్, పబ్లిక్ ట్రాన్సుపోర్ట్, ట్రావెల్ ఏజెన్సీలు వంటి వారు టూరిజం పైన ఆధారపడి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని, పర్యాటక ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతున్నాయని అందులో తిరుపతి కూడా పర్యాటకం గా ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ సంవత్సరం పర్యాటక దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం టూరిజం అండ్ గ్రీన్ ఇన్వెస్ట్మెంట్ అని, దీని ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధన కోసం పర్యావరణాన్ని కాపాడుకుంటూ టూరిజం ను అభివృద్ధి పరచడమే అన్నారు. జెసి మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నేడు టూరిజం శాఖ ఆధ్వర్యంలో నగరంలో 2 కే రన్ నిర్వహించామని టూరిజం ఒక పెద్ద వ్యవస్థ అని దీనిపై ఆధార పడి ఎన్నో ఆర్థిక వ్యవస్థలు ఉన్నాయని మనం టూరిజం ను అభివృద్ధి చేస్తే ఆర్థికాభివృద్ధి జరుగుతుందని, ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. తిరుపతి నగరం మంచి పర్యాటక నగరమని, ఈ ప్రాంతానికి వచ్చే టూరిస్టులకు స్నేహ భావంతో సహకారం అందించి వారిని మళ్లీ మన ప్రాంతానికి వచ్చే విధంగా మనం ఆతిథ్యం ఇవ్వాలని, టూరిస్టులకు మోడల్ సిటీగా కనిపించేలా ఉండాలని దీనికి ప్రజలందరి సహకారం ఉండాలన్నారు. టూరిజం అభివృద్ధిపై అవగాహన కలిగించడానికి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసిన ఏజెన్సీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్.పి మాట్లాడుతూ తిరుపతి ప్రముఖ పుణ్యక్షేత్రం అయినందున లక్షలాది ప్రజలు దైవ దర్శనం కోసం తిరుపతికి వస్తుంటారని తిరుపతి నగరంతో పాటుగా, చుట్టు పక్కల ప్రాంతాల్లో కూడా వివిధ కాన్సెప్ట్ తో పర్యాటక ప్రదేశాలు అభివృద్ధి పరిచితే టూరిజం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అనంతరం విద్యార్థులు, అధికారులు, ప్రజలు ప్రతిజ్ఞ చేసి ర్యాలీలో శిల్పారామం వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ వారు మాధురి రెమిడీ హాస్పిటల్ వారిచే మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యటకశాఖ ఆర్‌డి రమణ ప్రసాద్ జిల్లా పర్యాటక, సాంస్కృతిక శాఖ అధికారి రూపేంద్రనాథ్, శిల్పారామం ఏఒ ఖాదర్ వలీ, అస్వీ ఇన్ఫ్రా గోల్డెన్ లక్సరీ విల్లాస్ ఏజెన్సీ ప్రతినిధులు, డాక్టర్లు రాజేష్ రెడ్డి, సోనా తేజస్వి పాల్గొన్నారు.

వైసిపిలో అసమ్మతి గళం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న వేళా వైసిపిలో డొల్లతనం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. నియోజకవర్గంలోని పిచ్చాటూరు మండలం వైసీపీ మాజీ కన్వీనర్, ప్రస్తుత ఎంపీపీ భర్త హరిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని నాయకులు అసమ్మతిగళం వినిపించారు . హరిశ్చంద్ర రెడ్డికి, ఎమ్మెల్యేకు మధ్య గత కొద్దికాలం నుంచి విభేదాలు నెలకొనడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. పిచ్చాటూరు మండల కన్వీనర్ మార్పులు చేయడంతో కె.టి హరించంద్ర రెడ్డి ఎమ్మెల్యే పై తిరుగుబావుట ఎగురవేశారు. మండల కేంద్రమైన పిచ్చాటూరు లో వైసిపి మాజీ కన్వీనర్ కె.టి హరించంద్ర రెడ్డి సర్పంచ్ లు ఎంపిటిసి లు కార్యకర్తలు తో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'వైసిపి కాదు ఎమ్మెల్యే కి వ్యతిరేకం.. జగన్న పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధి కి కృషి చేశాను. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలని అడిగిన పాపనికి ఎమ్మెల్యే ఎంపిటిసి ఎన్నికల అనంతరం ఇతర పార్టీ నుంచి వచ్చిన వ్యక్తులకు అందలం ఎక్కించడం ఎంత వరకు సబబు ?' అని అన్నారు. ఎంపిటిసి ఎన్నికల్లో పార్టీ వ్యతిరేకంగా పోటీ చేసిన రెబెల్ అభ్యర్థి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా ఎమ్మెల్యే వర్గపోరు కు ఆజ్యం పోశారన్నారు. పార్టీ వ్యతిరేకంగా పనిచేసిన వారికి నామినేషన్ పదవులు కట్టబెట్టి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి పార్టీకి నష్ట పరుస్తున్న వాళ్ళని అందలం ఎక్కిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.గడప గడప కార్యక్రమంలో పాల్గొనలేదని అధిష్టానం దృష్టికి తీసుకొని వెళ్లి కన్వీనర్ నుంచి తప్పించినట్లు చెప్పారు. గడప గడప కార్యక్రమం కీలపూడి లో ప్రారంభం నుంచి నేటి వరకు జరిగిన పరిణామాలకు బహిరంగ చర్చకు సిద్ధం అని ఎమ్మెల్యే కు సవాల్ విసిరారు. పార్టీకి వ్యతిరేకంగా ఎక్కడ పని చేసిన మీరు తీసుకున్న నిర్ణయానికి ఏకీభవిస్తా , ఎమ్మెల్యే పార్టీని భ్రష్టు పట్టిస్తున్న వ్యక్తులు వెంట పెట్టుకొని ఎమ్మెల్యే వెళ్ళడం వ్యతిరేకత వ్యక్తం చేస్తే ఎమ్మెల్యే కన్వీనర్ పదవి నుంచి తప్పించడానికి కుయుక్తులు చేసి పక్కన పెట్టడం ఎంత వరకు సబబు? అని ప్రశ్నించారు.అనంతరం సభ వేదిక నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జి ధరించి ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో పిచ్చాటూరు సర్పంచ్ కె.జి రోస్ రెడ్డి భూపతి అయ్యప్ప వైఎస్ ఎంపిపి ఎంపిటిసిలు వేలు కో అప్షన్ మెంబర్ ఇస్మాయిల్, గోవిందన్, శేషం న్ , ప్రతాప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ప్యాండియన్, ఆర్ఎస్ రాజు, ముని రాజా, రాజా, సతీష్ మురళి, విజయ్, పాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణ ఎంపికల్లో 13 మంది ఎంపిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్, కెమిస్ట్రీ విభాగం, బయోసైన్స్ రీసర్చ్ ఫౌండేషన్ సంస్థ, కాంచీపురం వారి సంయుక్త ఆధ్వర్యం లో ట్రైనీ సైంటిస్ట్స్, అనలిటికల్ కెమిస్ట్ ఉద్యోగాల కోసం బుధవారం కళాశాల లో జరిగిన ప్రాంగణ ఎంపికల్లో 27 మంది అభ్యర్థులు హాజరుకాగా 13 మంది ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. శ్రీనివాసులు రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ వి వీరయ్య, ఐక్యూఏసి కోర్డినేటర్ డా పి సుజన, జేకేసి సమన్వయకర్త సంధ్య ఆదూరి, కెమిస్ట్రీ డిపార్టుమెంట్ ఇంచార్జ్ డా పిహరి బాబు, డా. యం శంకర్ రావు, సమన్వయకర్త ఎం యస్ సి కెమిస్ట్రీ, రమేష్ బాబు, లెక్చరర్ ఇన్ కెమిస్ట్రీ ఎస్ఐఏ జిడిసి శ్రీకాళహస్తి, జేకేసి ఎఫ్ఎం టి. కిషోర్, ఇతర అధ్యాపకులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత గూడూరుకు సహకరించాలి..

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్లాస్టిక్ రహిత గూడూరుకు అందరూ సహకరించాలని స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పిలుపు నిచ్చారు. స్వచ్ఛత హి సేవా వారోత్సవాల్లో భాగంగా గూడూరు పట్టణం లోని డీ.ఆర్.డబ్ల్యూ కళాశాల ఆవరణలో అవగాహన నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రం చేశారు. గూడూరు పట్టణంలోని డీ.ఆర్.డబ్ల్యూ కళాశాలలో పురపాలక సంఘం కమిషనర్ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా వారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ స్వచ్ఛ భారత్ లో భాగంగా చీపురు పట్టారు. విద్యార్థులచే స్వచ్ఛ భారత్ పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పురపాలక సిబ్బం ది, విద్యార్థులకు అవగాహనతోపాటు పలు సూచన లిచ్చారు.కళాశాల ప్రతినిధులు దేవసేనమ్మను ఘనంగా సత్కరించారు. పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ లో యువత భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. స్వచ్ఛ గూడూరుకు తొమ్మిదేళ్ళుగా కృషి చేస్తున్నానని, ఇప్పటికి 50శాతం వరకు మార్పు తీసుకురాగలిగానని తెలిపారు.ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి గుడ్డ సంచులు వాడాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత గూడూరుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె వివరించారు.ఇంకా కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోదండరామయ్య, గోపాల్ యాదవ్, చిన్న, సాయి, ముని,ఇమ్రాన్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి

- మున్సిపల్ కమిషనర్ కు సిఐటియు వినతి



ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి విజయవాడలో పలు ఆందోళనా కార్యక్రమాలు జరుగుతున్నాయని, తిరుపతి నగరంలో నెలకొని ఉన్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో నేతలు మున్సిపల్ కమిషనర్ హరితకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె. వేణుగోపాల్, ఉపాధ్యక్షులు టి. సుబ్రమణ్యం మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చి ఇంతవరకూ అమలు చేయలేదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కోరారు. తిరుపతిలో పారిశుధ్య కార్మికులందర్నీ పారిశుధ్య పనులకే వినియోగించాలని కార్పొరేటర్లు, అర్హతలేని సిబ్బంది ఇళ్ల వద్ద పనిచేసే కార్మికులను మున్సిపల్ పనులకు వినియోగించాలని, పారిశుధ్య కార్మికుల కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాన్నారు. కార్మికులను మోసం చేసి ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాత్రి వేళల్లో మహిళా కార్మికులకు డ్యూటీ కేటాయించవద్దని, తెల్లవారుజామున డ్యూటీకి వచ్చే కార్మికులకు టీ, టిఫిన్ సౌకర్యం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు పి. మునిరాజా, సిఐటియు నాయకులు పి. బుజ్జి, పి చిన్న ఆర్. మల్లికార్జున రావు, డి. పార్థసారధి రెడ్డి పాల్గొన్నారు.

బాల్య దశలోనే పలు అంశాలపై అవగాహన కల్పించాలి

అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి -కోట : విద్యను అభ్యసించే చిన్న వయస్సులోనే పలు రకాల అంశాలపై అవగాహన కలిగి ఉండడం ఉన్నతమైందని శ్రీ చైతన్య స్కూల్ ఫ్రీ ప్రైమరీ ఇంచార్జ్ వినీల అన్నారు. బుధవారం కోట మండలంలోని శ్రీ చైతన్య స్కూల్ లో చదువుతున్న ఫ్రీ ప్రైమరీ పిల్లలు ప్రిన్సిపాల్ ఎమ్.వెంకట సుదీర్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్, అగ్ని మాపక కేంద్రం, తదితర లాంటి పలు ఈవెంట్స్ ను క్షుణ్ణంగా పరిశీంచారు. అంతే కాకుండా పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్ ఐ పుల్లారావు,హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి లు పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి? వాటి విధులు, విధానాలు క్లుప్తంగా వివరించారు. సమీపంలోని అగ్ని మాపక కేంద్రం ఆవశ్యకతను పిల్లలకు వివరించారు. పిల్లలు ఇలాంటి వాటిపై అవగాహన చేసుకోవాలని బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, ప్రభుత్వ ఆసుపత్రి లాంటి ఫీల్డ్ ట్రిప్ లు కేటాయించామని ఫ్రీ ప్రైమరీ ఇంచార్జ్ వినీల తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ పీడీ ఎస్.ఠాగూర్, టీచర్లు పర్వీన్, ప్రీతి, గాయత్రి పాల్గొన్నారు.

రాష్ట్ర హ్యాండ్ బాల్ పోటీలకు గొల్లపల్లి విద్యార్థులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు రూరల్ మండలం రామకృష్ణాపురం జిపి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు భారతి తెలిపారు. జడ్‌పి ఉన్నత పాఠశాల బి ఎన్ కండ్రిగ లో ఈ నెల 25వతేదీ నిర్వహించిన ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు 0-14 విభాగంలో సంధ్య, ముని మోహిత్, యూ -17 విభాగంలో చైతన్య కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈ ఎంపిక పట్ల సర్పంచ్ విరిత దేవేంద్రరెడ్డి, వైస్ ఎంపిపి మునస్వామిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు తెనాలి లో 29,30,01 వ తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పిడి గోపీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు స్ఫూర్తి దాయకం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణ పరిధిలో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నాయని వైసీపీ సీనియర్ నాయకుడు , రోటరీ క్లబ్ సీనియర్ సభ్యుడు గోపాల్ రెడ్డి పేర్కొన్నారు . బుధవారం తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని డి.ఎస్.ఆర్ కమ్యూనిటీ హాల్లో రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగుల భరోసా నిర్వహించారు . రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగుల భరోసా కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన దివ్యాంగులకు ఫల సరుకులు అందజేశారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను అమలు చేసి క్రమం తప్పకుండా పేదలకు సాయం అందించడం అభినందనీయమని తెలిపారు . స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహక రిస్తున్న దాతలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులుపాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో 12గొర్రెలు మృతి

- రూ. 1.5 లక్షలు నష్టం

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గొర్రెలు

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని పంజాం గ్రామంలో బుధవారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి విద్యుత్ తీగ తెగిపడి 12 గొర్రెలు మృతి చెందాయని, వాటి విలువ రూ 1.50 లక్ష వుంటుందని గొర్రెల యజమాని కుంటి మణి తెలిపారు. పంజాం గ్రామానికి చెందిన మణి గొర్రెలను పెంచు కొన్ని జీవించేవాడని ప్రతిరోజు ప్రకారమే మంగళవారం మేతకు వెళ్లి తిరిగి వచ్చిన గొర్రెలను రోజు ప్రకారం దొడ్డిలో తొలి ఇంటికి వెళ్లానని అన్నారు. అర్ధరాత్రి వర్షం పడిన తర్వాత మందుల కొన్ని గొర్రెలు అరవడంతో వచ్చి చూడగా 12 గొర్రెలు మృతి చెందినట్లు దిగ్భ్రాంతికి గురైనట్లు తెలిపారు . వాటితోనే తమ జీవనాధారం అని ఉన్నట్లుండి ఇలా జరగడంతో తమ ఆశలు ఆవిరయ్యాయన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. పశు వైద్యలు డాక్టర్.శేఖర్ ఆధ్వర్యంలో గొర్రెలకు పంచనామా చేసి నివేదికను సమర్పించారు.

విద్యుత్ లైన్ మ్యాన్ వివరణ

బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి చెట్టుకొమ్మ విరిగి విద్యుత్ తీగలపై పడడంతో ఎల్ టి విద్యుత్ తీగ తెగి దొడ్డే పై పడిందని అందు వల్ల ప్రమాదవశాత్తు గొర్రెలు మృతి చెందాయని ఆ ఏరియా లైన్‌మ్యాన్ నాగరాజు తెల్లిపారు.

అరాచక పాలనకు చమర గీతం పాడుదాం : టిడిపి

ప్రజాశక్తి -రామచంద్రపురం: రాష్ట్రంలో అరాచక శక్తుల పాలనకు ప్రజలు చమర గీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని రామచంద్రపురం మాజీ ఎంపీపీ డి బిందు మాధవి అన్నారు. చంద్రబాబు నాయుడు పై అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేను అనే కార్యక్రమం లో భాగంగా అనుపల్లి గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బండి విజయ్ కుమార్ రెడ్డి, పంతులు వెంకటేష్ నాయుడు, ఎద్దుల గుణసుందరమ్మ, బూత్ కమిటీ అధ్యక్షులు ఏ దేవరాజులు, నాయకులు సురేష్ రాయల్, ఆర్ చెన్నకేశవులు, దుద్దే మధు, బొడ్డు అర్జునయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ టీడీపీ యువత ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎన్టీఆర్ భవన్ వద్ద కళ్లకు గంతలతో నిరసన తెలిపారు. తిరుపతి పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షుడు కృష్ణ యాదవ్, నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి వీరికి సంఘీభావం తెలియజేశారు. బాబు త్వరలోనే బయటకు వస్తాడనీ, జగన్ భరతం పడతాడని తెలుగు యువత నాయకులు అన్నారు. చెంచయ్య నాయుడు, రవీంద్రనాథ్ రెడ్డి, రాజేష్ నాయుడు, కిట్టు, ప్రతాప్, కయ్యూరి దిలీప్ పాల్గొన్నారు.

నారా చంద్రబాబు నాయుడుకు న్యాయం దక్కేలా చూడాలని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య, మాజీ రాష్ట్ర కార్యదర్శి డా.ఎం.ఉమేష్ రావు ఆధ్వర్యంలో బుధవారం న్యాయ దేవతకు పుష్పార్చన చేశారు. ధర్మాన్ని కాపాడమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ధర్మ పాలన జరిగేలా చూడాలని టీడీపీ శ్రేణులు ఒంటి కాలిపై నిలబడి సామూహిక ప్రార్థనలు చేశారు.

బోయి భీమన్న స్మారక పురస్కారానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి,-చిన్నగొట్టిగల్లు: భాకరాపేటకు చెందిన ఉషోదయ ఫౌండేషన్ వారు అక్టోబర్ 14, 15 తేదీల్లో దసరా సెలవుల్లో వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన పిల్లలకు, పెద్దలకు, ప్రతిభా వంతులకు బోయి భీమన్న జాతీయ స్మారక పురస్కారం ఇవ్వనున్నారని ఆ సంస్థ వ్యవ స్థాపకులు డా.ధనాశి ఉషారాణి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ నాట్యం, సాహిత్యం , విద్య ,సేవా, వివిధ వృత్తి కళాకారులు, క్రీడలు ,కరాటే, ఎన్‌సిసి వంటి వివిధ విభాగాల్లో పాల్గొనదలచినవారు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు .రిజిస్ట్రేషన్ చేసుకోదలచిన వారు తమ వివరాలను అక్టోబర్ 7 తేదీ లోపు క్రింది నెంబర్లు 9441803495 7075517538 కి వాట్సాప్ ద్వారా తమ వివరాలను పంపాలన్నారు. ప్రతిభలో ఎంపిక అయిన వారికి బోయి భీమన్న స్మారక పురస్కారం సర్టిఫికెట్ మరియు శాలువాతో ఈ సత్కరిస్తామని రచయిత్రి డా. ధనాశి ఉషారాణి తెలిపారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు.

ఐఐటిని సందర్శించిన జెఎన్‌వి విద్యార్థులు

ఐఐటిని సందర్శించిన జేఎన్‌వి విద్యార్థులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: చిత్తూరు, కడప జిల్లాల జవహర్ నవోదయ విద్యాలయాలకు చెందిన వంద మంది విద్యార్థుల బృందం బుధవారం ఏర్పేడు వద్ద తిరుపతి ఐఐటీని సందర్శించింది. విజ్ఞాన జ్యోతి పథకంలో భాగంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్(స్టెమ్) రంగాల్లో వివిధ కెరీర్ అవకాశాలు, రోల్ మోడల్‌లను పరిచయం చేయడం ద్వారా వారికి సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. విద్యార్థులు ఐఐటి అధ్యాపకులు, పరిశోధనా పండితులతో సంభాషిం చారు. సంస్థ వివిధ విద్యా కార్యక్రమాలు, పరిశోధన కార్యకలాపాల గురించి తెలుసుకున్నారు. ప్రయోగశాలలు, వర్క్‌షాప్‌లను కూడా సందర్శించారు. ప్రయోగాలు, ప్రదర్శనలలో పాల్గొని తమకు కలిగిన అనుభూతిని అధ్యాపకులతో పంచుకొని ఆనందించారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

6న చలో విజయవాడ ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సిఐటియు ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వర్గం సమావేశం బుధవారం సూళ్లూరుపేట సిఐటియు కార్యాలయంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.వి.రమణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గౌరవాధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం మాటాడుతూ ఆటో కార్మికులు సమస్యలు తీవ్రమవుతున్నాయని అక్టోబర్ 6 తేదీ చలో విజయవాడ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను జిల్లాలో ఉన్న ఆటో కార్మికులందరూ కలిసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.వి. రమణయ్య, తంజావూరు మురళి మాట్లాడుతూ ఈ చలానాలు ప్రైవేట్ ఫైనాన్స్ లు, సమస్యలతో పాటు ఓబర్, ఓలా,రాపెడ్,సంస్థలు, ఆటో కార్మికుల పాలిట శాపాలుగా మారాయని, నూతన మోటార్ వాహనాల సవరణ చట్టం మూలంగా ఆటో కార్మికుల బతుకులు వీధిన పాలు అయ్యే ప్రమాదం ఉన్నందున ఆటో కార్మికులందరూ ఐక్యంగా పోరాడ వలసిన అవసరం వుందన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట అధ్యక్ష, కార్యదర్శులు డి. రమణయ్య, కె.లక్ష్మయ్య, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్.అల్లెయ్య, సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు కె.సాంబశివయ్య, యుటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ చంద్రశేఖర్, పిమనోహర్, బి రమేష్, కుమార్, పురుషోత్తం పాల్గొన్నారు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బి ట్రేటర్, చిత్తూరు.

DRCF No. 342/2022

M/s కపిలేశ్వర్ చిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మదనపల్లి. ...డిస్‌ప్యూటెంట్

Vs

బి.రాజేంద్ర, వగైరాలు. ...అపోనెంట్స్

అపోనెంట్ నెం.2కు నోటీసు

అపోనెంట్ నెం.2 గుండుపల్లి భాగ్యశేఖర్, S/o యల్లప్ప, వయస్సు 50 సం॥లు, హిందూ, సీనియర్ అసిస్టెంట్, ఎపిఎస్‌పిడిసిఎల్ సీనియర్ అసిస్టెంట్, తిరుపతి.

డిస్‌ప్యూటెంట్ డిస్‌ప్యూట్ బాకీ మొత్తం రూ.80, 060/-లు రాబట్టుకొనుటకు గాను మీ పైన దావా దాఖలు చేసి డిస్‌ప్యూట్‌లో అపోనెంట్ నెం.2 అయిన మీరు 30.9.2023 న తేదీన ఉదయం 11.00 గంటలకు డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ ఆఫీస్ ఆఫ్‌ది డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంట్, చిత్తూరు నందు హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు లేనియెడల మీ పరోక్షమున డిస్‌ప్యూట్ తీర్మానించబడును.

By Order of the Hon'ble Deputy Registar of Chits/ Arbitrator, Chittor, O/o The District Registar and Stamps Department, Chittor.